# MP Chamala Kirran Kumar Reddy visited AIIMS, Bibinagar.

ఈనాడు
epaper.eenadu.net

## గడువులోగా పనులు పూర్తిచేయాలి: ఎంపీ చామల

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్‌లో భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎయిమ్స్ పాలకమండలి సభ్యుడు, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. ఎయిమ్స్‌ను సోమవారం సందర్శించిన ఆయన భవన నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.



ఎయిమ్స్‌లో నిర్మాణ పనులపై సమీక్షిస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో డైరెక్టర్ అమితా అగర్వాల్

ఎయిమ్స్‌లో అగ్నిమాపక కేంద్రం, ఆస్పత్రి దగ్గర అన్ని బస్సులు ఆపాలని, ఉప్పల్ నుంచి బీబీనగర్ ఎయిమ్స్‌కు ప్రత్యేక బస్సు నడిచేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ అమితా అగర్వాల్ ఎంపీని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్, మెడికల్ పర్యవేక్షకుడు మహేశ్వర్‌రెడ్డి , నితిన్ అశోక్‌జాన్, మృదుల, ప్రశాంత్, హైట్స్ వైస్ ప్రెసిడెంట్ రత్నాచలం, అసిస్టెంట్ ప్రాజెక్టు ఇంజినీర్ మహ్మద్ ఆరిఫ్ బాషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

# బీబీనగర్ ఎయిమ్స్ సందర్శించిన ఎంపీ చామల



ఎయిమ్స్‌ను సందర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

బీబీనగర్, నవంబర్ 3: ఉద్యోగ నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు, బీబీనగర్ ఎయిమ్స్ పాలక మండలి సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమావరం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌ను ఆయన సందర్శించి నిర్మాణ పనులుతో పాటు వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా నిర్వహించి, స్థానిక యువతకు అవకాశాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు.

04/11/2025 | Yadadri | Page : 2
Source : https://epaper.ntnews.com/

సాక్షి

# ఎయిమ్స్ డైరెక్టర్‌ను కలిసిన ఎంపీ



ఎయిమ్స్ డైరెక్టర్‌తో సమావేశమైన ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్: ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్‌ను కలిశారు. ఎయిమ్స్ అభివృద్ధిపై చర్చించారు. ప్రస్తుతం కల్పిస్తున్నవి, కల్పించాల్సిన మౌలిక సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఎయిమ్స్‌లో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, ఎయిమ్స్ వద్ద అన్ని బస్సులు ఆపించాలని, ఉప్పల్ నుంచి ప్రత్యేక బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి ఎయిమ్స్ అధికారులు విన్నవించారు.

04/11/2025 | Yadadri District | Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజా అక్షరం
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

# బీబీనగర్ ఎయిమ్స్ సందర్శించిన ఎంపీ చామల







**బీబీ నగర్ నవంబర్ 3(ప్రజా అక్షరం)**

తెలంగాణలోని బీబీనగర్ ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) పాలక మండలి సభ్యుడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈరోజు సందర్శించి ఎన్ సి సి కీ సంబంది చినటువంటి కాంట్రాక్టర్ అలాగే బిల్డింగ్లను పర్యవేక్షిస్తు న్నటువంటి హైట్స్ అనే సంస్థ ప్రతినిధులతో సమీక్షా నిర్వహించి, ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించడం జరిగింది, అలాగే నియామకాలకు సంబంధించి పారదర్శకంగా జరగాలని అట్టి జాబ్స్ లలో లోకల్ వాళ్లకి కచ్చితంగా ఎక్కువగా ప్రిఫరెన్స్ ఇవ్వాలని వారికి సూచించడం జరిగినది.అంతకు ముందు నూతనంగా ఎయిమ్స్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అమితా అగర్వాల్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంఎస్ డైరెక్టర్ గారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి 1. అగ్నిమాపక కేంద్రం 2. ఎయిమ్స్ బీబీనగర్ వద్ద అన్ని బస్సులను ఆపడానికి 3. ఉప్పల్ నుండి ఎయిమ్స్ బీబీనగర్ కు ప్రత్యేక బస్సు కొసం విన్నవించారు, దినికి ఎంపీ చామల సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 4 నవంబరు 2025

# బీబీనగర్ ఏయిమ్స్‌లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలి

– భువనగిరి ఎంపీ
చామల కిరణ్ కుమార్ రెడ్డి

## బీబీనగర్ ఎయిమ్స్ సందర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి )- ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా సోమవారం తెలంగాణలోని బీబీనగర్ ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) పాలక మండలి సభ్యుడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సందర్శించి [illegible] కి సంబంధించినటువంటి కాంట్రాక్టర్ అలాగే బిల్డింగ్‌ను పర్యవేక్షిస్తున్నటువంటి హైట్స్ అనే సంస్థ ప్రతినిధులతో సమీక్షా నిర్వహించి, ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. అభివృద్ధి కార్యక్రమాలు ఫలితంగా వేసిన ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు.అలాగే నియామకాలకు సంబంధించి పారదర్శకంగా జరగాలని ఇట్టి జాబ్స్ లలో లోకల్ వాళ్లకి కచ్చితంగా ఎక్కువగా ప్రిఫరెన్స్ ఇవ్వాలని వారికి సూచించడం జరిగినది. భువనగిరి పార్లమెంటు స్థాన పరిధిలో ప్రతి ఆసుపత్రికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేసిందని, సంబంధిత సిబ్బంది వైద్య అధికారులు అందుబాటులో ఉండి నిరుపేదలకు మెరుగైన వైద్య సౌకర్యము అందించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా,వైద్యంకు పెద్దపీట వేస్తుందని, నిరుపేదలకు అన్ని సౌకర్యాలు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. అంతకు ముందు నూతనంగా ఎయిమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అమితా అగర్వాల్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఏ ఎం ఎస్ డైరెక్టర్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి,1. అగ్నిమాపక కేంద్రం,2. [illegible] బీబీనగర్ వద్ద అన్ని బస్సులను ఆపడానికి,3. ఉప్పల్ నుండి ఎయిమ్స్ బీబీనగర్ కు ప్రత్యేక బస్సు కొరకు విన్నవించారు. అందుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడారు.

INDIAN CHRONICLE
04 Nov 2025 - Page 5



# Doctors..staff..should work to provide better medical services at Bibinagar AIIMS

## Bhuvanagiri MP Chamala Kiran Kumar Reddy“



“*MP Chamala Kiran Kumar Reddy visited Bibinagar AIIMS“”(Mandava Srisailam.. Yadadri Bhuvanagiri District Bureau... Indian Chronicle.. November 3):- Bhuvanagiri MP Chamala Kiran Kumar Reddy said that the state government under the leadership of CM Revanth Reddy will sanction crores of rupees in funds to provide better medical services to the people. As part of this, on Monday, Bhuvanagiri MP Chamala Kiran Kumar Reddy, a member of the Governing Council of the All India Institutes of Medical Sciences (AIIMS) in Bibinagar, Telangana, visited and reviewed with the contractor related to NCC and representatives of the company Heights, which is supervising the buildings, and set a deadline for completing these works as soon as possible. They should strive to provide better healthcare to the people as a result of development programs. They were also advised to be transparent in recruitment and give more preference to locals in such jobs. On this occasion, he said that the government has sanctioned more funds to provide better healthcare to every hospital in the Bhuvanagiri Parliament constituency, and the relevant staff and medical officers should be available to provide better medical facilities to the poor. He clearly stated that the government is giving priority to education and healthcare, and the credit for providing all facilities to the poor goes to the state Chief Minister Revanth Reddy. Earlier, he congratulated Dr. Amita Agarwal, who took charge as the new AIIMS Director. AMS Director Hon'ble MP Chamala Kiran Kumar Reddy requested, 1. Fire station, 2. All buses to be stopped at AIIMS Bibinagar, 3. Special bus from Uppal to AIIMS Bibinagar. MP Chamala Kiran Kumar Reddy responded positively to this and spoke to the officials.

సూర్య
www.suryaa.com
04 Nov 2025 - Page 1

# బీబీనగర్ ఎయిమ్స్ ను సందర్శించిన ఎంపీ చామల



**బీబీనగర్, మేజర్ న్యూస్:**

బీబీనగర్ ఎయిమ్స్ ను పాలక మండలి సభ్యుడు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం సందర్శించారు.నూతన భవనాలను పర్యవేక్షిస్తున్నటువంటి హైట్స్ అనే సంస్థ ప్రతినిధులతో సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా జరగాలని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని వారు అన్నారు. అంతకు ముందు నూతనంగా ఎయిమ్స్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అమితా అగర్వాల్ కు శుభాకాంక్షలు తెలిపారు.డైరెక్టర్ అమిత అగర్వాల్ తో ఎంపీ చామల కొన్ని సమస్య లు పరిష్కరించాలని ముఖ్యంగా అగ్నిమాపక కేంద్రం,రోగుల సౌకర్యార్థం అన్ని బస్సులను కూడా ఎయిమ్స్ వద్ద ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ అధికారులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.